# నవభూమి హైదరాబాద్

07 జనవరి,2025 మంగళవారం|పేజీలు:8

www.epaper.navabhoomi.in


# తెలంగాణ రాష్ట్రానికి సహకరించండి

- రాష్ట్రాభివృద్ధికి తోడ్పాటు ఇవ్వండి..మీ లక్ష్యసాధనలో భాగమవుతాం
- బందర్-హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్‌హైవే, ప్రత్యేక రైల్వే లైన్,
- రీజినల్ రింగ్ రైల్, మెట్రో రెండోదశ మంజూరు చేయండి
- వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్ ఏర్పాటుకు అవకాశమివ్వండి
- ప్రధాని నరేంద్రమోదీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి



హైదరాబాద్-నవభూమిబ్యూరో

“మనదేశం ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థికాభివృద్ధి సాధించాలన్న మీ లక్ష్యంలో భాగస్వామి అయ్యేందుకు తెలంగాణ సిద్ధంగా ఉంది. ఇందుకోసం తెలంగాణ అభివృద్ధికి సంపూర్ణంగా సహకరించండి” అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి.. ప్రధాని నరేంద్రమోదీతో అన్నారు. ఏపీలోని బందర్ పోర్టు నుంచి హైదరాబాద్ వరకు ప్రత్యేక రైల్వేలైను, ప్రత్యేక గ్రీన్‌ఫీల్డ్ హైవే అత్యంత కీలకమని, ఈ రెండింటినీ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రీజినల్ రింగ్‌రోడ్డుతో పాటు రీజినల్ రింగ్ రైల్‌కు సహకరించాలన్నారు. హైదరాబాద్ మెట్రో రెండో దశకు సంబంధించి కేంద్రానికి ఇప్పటికే ప్రతిపాదనలు పంపించామని, ఈ ప్రాజెక్టుకు సంపూర్ణ సహకారం కావాలని అన్నారు. సోమవారం చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్ వర్చువల్‌గా పాల్గొన్నారు. ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉన్న చర్లపల్లి టెర్మినల్‌ను పూర్తిచేసి ప్రారంభించినందుకు రాష్ట్ర ప్రజల తరపున ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు.

“తెలంగాణలో పోర్టు లేదు. ఏపీలోని బందరు పోర్టు మాకు దగ్గర్లో ఉంది. అక్కడి నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక గ్రీన్‌ఫీల్డ్ హైవేతోపాటు ప్రత్యేక రైల్వేలైన్ అందుబాటులోకి వస్తే రవాణా సులభతరమవుతుంది. ఇక్కడ డ్రైపోర్టు కూడా ఏర్పాటు చేస్తే పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి దోహదపడుతుంది. హైదరాబాద్ నుంచే 35 శాతం బల్క్ డ్రగ్స్ ఉత్పత్తి జరుగుతోంది. దీంతోపాటు ఎలక్ట్రిక్ వాహనాల తయారీకి కూడా తెలంగాణలో పుష్కలంగా అవకాశాలున్నాయి. ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు దక్షిణ కొరియా కంపెనీలు సిద్ధంగా ఉన్నాయి. సెమీ కండక్టర్ యూనిట్‌ను మంజూరు చేయండి. మరోవైపు 370 కిలోమీటర్ల రీజినల్ రింగ్ రోడ్డు లో భాగంగా 170 కిలోమీటర్లకు సంబంధించి టెండర్లు పిలిచారు. దీంతోపాటు రీజినల్ రింగ్ రైల్ కూడా అవసరం. రెండోదశ మెట్రో ప్రతిపాదనలు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. వికారాబాద్-కృష్ణా రైల్వేలైన్‌నూ మంజూరు చేయండి” అని రేవంత్‌రెడ్డి.. ప్రధాని మోదీని కోరారు.

దేశ ఆర్థిక ప్రగతికి రైల్వేల అభివృద్ధి కీలకమని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలకు సైతం రైలు సౌకర్యం అందుబాటులోకి వస్తుండడం అభినందనీయమన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలో రైల్వేరంగం వినూత్న అభివృద్ధి సాధిస్తోందని పేర్కొన్నారు. రైల్వేశాఖ సహాయ మంత్రి సోమన్న మాట్లాడుతూ.. భారతీయ రైల్వేలో ఇది చరిత్రాత్మకమైన రోజు అన్నారు. తెలంగాణలో గడచిన పదేళ్లలో 346 కిలోమీటర్ల కొత్త లైన్లు నిర్మించినట్లు, 40 ఆర్వోబీలు పూర్తి చేసినట్లు తెలిపారు. రూ.430 కోట్లతో చర్లపల్లి టర్మినల్‌కు అత్యాధునిక సౌకర్యాలు కల్పించామన్నారు. దేశవ్యాప్తంగా 1400 రైల్వేస్టేషన్లను అప్‌గ్రేడ్ చేసినట్లు చెప్పారు. కాగా, అభివృద్ధిలో చర్లపల్లి టెర్మినల్ ట్రయల్ మాత్రమేనని, అసలు పండుగ ముందుందని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో ఐదు వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయని, త్వరలోనే వందేభారత్ స్లీపర్ రైళ్లు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. రూ.750 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, రూ.350 కోట్లతో నాంపల్లి రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఇక రాష్ట్రంలో జాతీయ రహదారులకు కేంద్రం ఇప్పటివరకు రూ.లక్షా 20 వేల కోట్లు ఖర్చు చేయగా, మరో రూ.80 వేల కోట్లు ఖర్చు చేయబోతోందని చెప్పారు. వరంగల్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. కొమురవెల్లి రైల్వేస్టేషన్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని వివరించారు. యాదాద్రి వరకు ఎంఎంటీఎసకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఇక రీజినల్ రింగ్ రోడ్డుకు రూ.26 వేల కోట్లు వెచ్చించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. కాగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంగా పనిచేస్తేనే అభివృద్ధి సా?ధ్యమవుతుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వ సహకారం రాబోయే రోజుల్లోనూ కొనసాగాలన్నారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ హైదరాబాద్‌ను వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా గుర్తించిన ప్రధాని మోదీ.. రైల్వే ప్రాజెక్టులకు పుష్కలంగా ని?ధులు కేటాయిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, ఒడిసా గవర్నర్ కంభంపాటి హరిబాబు, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

# జెఎన్‌టియు హెచ్ డైరీని ఆవిష్కరించిన వైస్ ఛాన్సిలర్ డా. బాలకిష్టారెడ్డి




**కూకట్‌పల్లి, జనవరి 06, (నవభూమి ప్రతినిధి) :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జేఎన్‌టీయూ హెచ్ రూపొందించిన 2025 క్యాలెండర్, డైరీ ని జేఎన్టీయూ హెచ్ ఇన్‌చార్జ్ వైస్ ఛాన్సలర్ డా. బాలకిష్టా రెడ్డి సోమవారం రెక్టర్ డా. విజయ్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డా. వెంకటేశ్వరరావు లతో కలసి ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 క్యాలెండర్, డైరీ విడుదల ఆలస్యానికి మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్‌కు నివాళి కార్యక్రమాలు ప్రధాన కారణమని తెలిపారు. పదవీ బాధ్యతలు స్వీకరించి నెల రోజులు పూర్తవుతున్న సందర్భంగా, హాస్టళ్ల సందర్శన, విద్యార్థుల సమస్యల పరిష్కారంలో తీసుకున్న చర్యలపై చర్చించారు. అడ్మినిస్ట్రేషన్ ఎట్ ద డోర్‌స్టెప్స్ ఆఫ్ ది నీడీ పేరుతో పెన్షనర్ల కోసం ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రారంభించినట్లు వీసీ తెలిపారు. అధ్యాపకుల 2016-2019 మధ్యకాలం నాటి పే రివిజన్‌కు సంబంధించిన బకాయిలను విడుదల చేసినట్లు వెల్లడించారు. సిబ్బంది సమస్యలపై దృష్టి నాన్-టీచింగ్ సిబ్బంది సమస్యలపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, ఒప్పంద ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని వీసీ వివరించారు. విశ్వవిద్యాలయ మిషన్ సిబ్బందికి రావలసిన న్యాయమైన ప్రాధాన్యతను ఇవ్వడం మా బాధ్యత అన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం చూపేందుకు మా టీమ్ కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల డైరెక్టర్లు, కాలేజీ ప్రిన్సిపాళ్లు, హెచ్‌ఓడీలు, కాంట్రాక్ట్ అధ్యాపకులు, నాన్-టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.




# విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తేవాలి

**కూకట్‌పల్లి, జనవరి 06, (నవభూమి ప్రతినిధి) :** విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని ఎప్పటికప్పుడు తమ దృష్టికి తేవాలని జేయన్టీయుహెచ్ యూనివర్సిటీ ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొ. బాలకిష్టా రెడ్డి అన్నారు. జేయన్టీయుహెచ్ యూనివర్సిటీలో ఉన్నత విద్యా మండలి చైర్మన్, తన చాంబర్ లో జేయన్టీయుహెచ్ జెఏసి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ యూనివర్సిటీ విద్యార్థుల పలు సమస్యలను కులంగశంగా వివరించారు వైస్ ఛాన్సలర్ సానుకూలంగా స్పందించి ప్రక్షాళన మొదలు పెట్టామని యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజ్ ఆఫ్ హైదరాబాద్ నుండి అత్యున్నతమైన ఆచార్యుల చేత, దేశంలోని ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థల్లోని ఆచార్యులచేత సుల్తాన్ పూర్, జగిత్యాల, వనపర్తి, సిరిసిల్ల, మహబూబ్ బాద్, పాలేరు కాలేజీల్లో ఆన్లైన్ తరగతులు జరిగేందుకు ప్రణాళిక రూపకల్పన, అకాడమిక్ కౌన్సిల్ అభివృద్ధి, నూతన సిలబస్ రూపకల్పన, ఇంటెలెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్, యూనివర్సిటీ క్యాంపస్ ప్రాంగణంలో వైఫై అభివృద్ధి, అన్ని డిపార్ట్మెంట్లలో మౌలిక సదుపాయాలు, అధునాతన ల్యాబ్స్, ప్రొజెక్టర్స్, తాగునీటి సదుపాయం కల్పించడం, జేయన్టీయుహెచ్ యూనివర్సిటీ పీర్ రివ్యూ జర్నల్ ప్రారంభం, యూనివర్సిటీ సమాచారం కొరకు న్యూస్ చానల్, ఫ్యాకల్టీ పర్ఫామెన్స్ అసెస్మెంట్, శాశ్వత ఆచార్యులకు టీచింగ్ వర్క్లోడ్ కేటాయించేందుకు చర్యలు,



ప్రతి నెలలో రెండు సార్లు క్లిన్ క్యాంపస్ కార్యక్రమం, యూనివర్సిటీలో పేపర్లెస్ టెక్నాలజీ అభివృద్ధి, స్పోర్ట్స్, కల్చరల్, యన్.యస్.యస్ యన్.సి.సి లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని త్వరలో అన్ని సమస్యలకూ పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ బొట్ల బిక్షపతి, వైస్ చైర్మన్ అంబటి తేజ, రాష్ట్ర అధ్యక్షులు బల్గర్ సందీప్, వర్కింగ్ ప్రెసిడెంట్ దాస్యం విక్రాంత్, జనరల్ సెక్రటరీ కె. దిలీప్, ఉపాధ్యక్షులు సంజయ్ పి. సుకుమార్ రెడ్డి, టి.తేజ, సోషల్ మీడియా ఇంచార్జ్ సెక్రటరీలు ఆర్. శివాజీ, యూనివర్సిటీ అధ్యక్షులు ఆదిమల్ల పవన్ కుమార్ జనరల్ సెక్రటరీ వేణు, ప్రణయ్ వైస్ ప్రెసిడెంట్ హార్ష, లోకేశ్వర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అభిరామ్, నర్సింహా, సాత్విక్, సెక్రటరీ శివ కుమార్, విక్రాంత్, సోషల్ మీడియా ఇంచార్జ్ శ్రవణ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 7,34,051



**కుత్బుల్లాపూర్- జనవరి 6:(నవభూమి ప్రతినిధి)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో ఈ రోజు ఫైనల్ ఓటరు జాబితాను పబ్లిష్ చేశారు .మొత్తం ఓటర్లు- 7,34,051, పురుష ఓటర్లు-3,82,611, మహిళా ఓటర్లు -3,51,274, ఇతరులు, -166,, -104 వి. నర్సింహ, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, 045-కుత్బుల్లాపూర్ నియోజకవర్గం డిప్యూటీ కమిషనర్, సర్కిల్-25, 045-కుత్బుల్లాపూర్ చెయ్యడం జరిగింది

# ప్లాస్టిక్ కవర్లను నిషేదించండి



**కుత్బుల్లాపూర్- జనవరి 6:(నవభూమి ప్రతినిధి)** హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని దెబ్బతీస్తున్న ప్లాస్టిక్ ను నిషేదించాలని ప్రముఖ పర్యావరణ వేత్త కోలా రవీందర్ ముదిరాజ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు.హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని దెబ్బతీస్తున్న ప్లాస్టిక్ పరిశ్రమలు, విక్రయదారులు, జిహెచ్ఎంసి అధికారులు, నాణ్యతలేని కవర్లు తయారుచేసి మార్కెట్లో విడుదల చేస్తున్న పరిశ్రమలపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లు వదిలేయడం వల్ల ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కవర్లతో నిండిపోతున్నది. ప్లాస్టిక్ కవర్లతో హైదరాబాద్ ను చూస్తే చాలా బాధాకరంగా మారింది. ఫంక్షన్ హాల్స్, హెూటల్స్, దేవస్థానాలకు నాణ్యత లేని కవర్లు ఇవ్వడం భవిష్యత్తులో మనం పర్యావరణాన్ని నాశనం చేసిన వారమవుతామని విచారం వ్యక్తం చేశారు. ఫంక్షన్ హాల్స్, హెూటల్స్, దేవస్థానాలకు నోటీసులు ఇచ్చి ప్లాస్టిక్ ఇస్తరాకులు ఇవ్వకుండా నోటీసులు ఇవ్వాలని కోరారు. త్వరలో జరగబోయే జాతరలో ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చు పెడుతుంది. ప్రభుత్వం నీళ్లు, కరెంటు, వైద్యం, పోలీసులు జిహెచ్ఎంసి సిబ్బందిని పెట్టి లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టిన సందర్భంగా దేవస్థాన కమిటీలకు ప్లాస్టిక్ కవర్లు వాడకుండా నోటీసులు ఇచ్చి నిరోదించాలని కోలా రవిందర్ ముదిరాజ్ డిమాండ్ చేసారు

# సంక్రాంతి ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన ప్రభుదాస్

## స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్

**కాప్రా,జనవరి6,(నవభూమి న్యూస్):** మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని తిరుమలనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ గ్రౌండ్ నందు నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ పోటీల్లో కాలనీలోని మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన ఐదుగురు విజేతలకు స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. పాల్గొన్న అందరి మహిళలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మల్లేశ్ గౌడ్, అమరేంద్ర బాబు, వెంకన్న గౌడ్, రాంప్రదీప్, శ్రీనివాస్, చంద్రశేఖర్, కృష్ణమోహన్, శేఖర్, రంగసాయి, మురళీకృష్ణ, శ్రీనివాస్, శశికళ తదితరులు పాల్గొన్నారు




# సంక్రాంతి పండుగకు ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలి

- పలు సూచనలు జారీ చేసిన బాలానగర్ సీఐ నర్సింహా రాజు
- కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 9490617444కు సమాచారం ఇవ్వండి




**కూకట్‌పల్లి, జనవరి 06, నవభూమి ప్రతినిధి :** సంక్రాంతి పండుగకు ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని బాలానగర్ సీఐ నర్సింహా రాజు అన్నారు. సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ సీఐ నర్సింహా రాజు ఓ ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి పండుగ పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు.. ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను కూడా అప్రమత్తం చేస్తున్నమన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్బంగా సీఐ నర్సింహా రాజు ప్రజలకు పలు సూచనలు చేశారు. సైబరాబాద్ కమిషనరేట్ లో పోలీసులు నిఘానేత్రం కింద ప్రజలు, కార్పొరేట్ కంపెనీల సీఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను చేదించామని, ప్రజలు కూడా తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటివారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలన్నారు. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదన్నారు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలని, రోడ్లపై నిలుపరాదన్నారు. బీరువా, లాకర్ తాళాలను ఇంట్లో ఉంచరాదని, తమతోపాటే తీసుకెళ్లాలన్నారు. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలని సూచించారు. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలన్నారు. ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్, పాల వారిని రావద్దని చెప్పాలన్నారు. పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చుమని చెప్పాలన్నారు. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదన్నారు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలన్నారు. టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలన్నారు. బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలన్నారు. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారన్నారు. ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితమన్నారు. హెూమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుందన్నారు. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు (షాయోమీ వంటి కంపెనీలు తక్కువ ధరకే) ఆన్లైన్ / మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయన్నారు. హెూమ్ సెక్యూరిటీ సర్వెలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తమన్నారు. ఇంటి భద్రతా పరంగా ఇంటికి దృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ గోద్రెజ్ హై సెక్యూరిటీ లాక్ సిస్టం ని వాడడం మంచిదన్నారు. తాళం వేయడం కంటే గోద్రెజ్ డోర్ లాక్ చేయడం వల్ల ఇంట్లో మనుషులు ఉన్నారా? లేరా? అనేది తెలియదు. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి, స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలన్నారు. కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలన్నారు. వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని సీఐ నర్సింహా రాజు తెలిపారు. కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 9490617444 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# ప్రజా సమస్యలకు సత్వరమే పరిష్కారం

- ప్రజావాణి కార్యక్రమంలో సుమారు 114 ఫిర్యాదులు
- జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ జనవరి6,(నవభూమి న్యూస్):** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియ తో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సుమారు114 ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

- పంచాయతీ భవనాలు ప్రారంభం
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

**దమ్మపేట డిసెంబర్ 6 నవభూమి:** దమ్మపేట మండలంలో మారప్పగూడెం, ఆర్లపెంట గ్రామపంచాయతీలకు నూతనంగా ఎంఎన్ఆర్ఇజిఎస్ నిధులు 20 లక్షల వ్యయంతో నిర్మించిన పంచాయతీ కార్యాలయాలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం ప్రారంభోత్సవం చేశారు.అనంతరం దమ్మపేట అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాల ఆవరణం, నాగుపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో నూతనంగా నిర్మించే అంగన్వాడీ భవనాలకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. లింగాలపల్లి తొట్టిపంపు గ్రామాలలో నూతనంగా మంజూరైన సీసీ రోడ్లు కల్వర్టుల నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. లింగాలపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆర్లపెంట గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక నిష్పక్షపాతంగా పారదర్శకంగా జరగాలి గ్రామస్తుల ఇష్టపూర్వకంగ వారి సమక్షంలోనే లబ్ధిదారులను ఎంపిక చేస్తాం ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతలో రానివారు అసంతృప్తి చెందవద్దు రాబోయే నాలుగు సంవత్సరాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించటమే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమైన లక్ష్యం రైతు భరోసా ద్వారా సంవత్సరానికి ఒక ఎకరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని ఇటీవల క్యాబినెట్ నిర్ణయించింది దీని ప్రకారంగా ఈనెల చివరి నుంచి ప్రతి ఒక్కరికి రైతు భరోసా ఇవ్వబోతున్నాం అన్నారు. భూమిలేని వారికి కూడా చేయూతనివ్వాలనే ఉద్దేశంతో ఒక్కొక్క కుటుంబానికి 12 వేలు త్వరలో ఇవ్వబోతున్నాం ధరణిలో జరిగిన తప్పులు సరి చేసేందుకు భూభారతి రెవెన్యూ చట్టాన్ని తీసుకొచ్చాం ఇకమీదట భూముల విషయంలో అవకతవకలు జరిగే అవకాశం లేదు పట్టాలు ఉండి భూమిలేని వారికి భూభారతి ఓ వరం ఈ చట్టం ద్వారా వారికి న్యాయం జరుగుతుంది.

# సమస్యలను పరిష్కరించాలి

## గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అవుట్సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వినతిపత్రం అందజేసిన కార్మికులు



**అల్వాల్, నవభూమి ప్రతినిధి , జనవరి 6 :** మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని సోమవారం బంజారాహిల్స్ లో వున్నా మినిస్టర్ కౌటర్స్ లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపడము జరిగింది మరియు మంత్రి గారి దుష్టికి అవుట్ సోర్సింగ్ ఉద్యోగ సమస్య లు చెప్పడం జరిగింది ముఖ్యం గా జీతాలు చెల్లించే మధ్యవర్తి ఏజెన్సీ వ్యవస్థను రద్దుచేసి డైరెక్ట్ గా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా జీతాలు చెల్లించాలని కోరినట్లు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ చెప్పారు . జరిగింది గెటర్ హైదరాబాద్ మెట్రో సిట్ కాబట్టి ఖర్చులు చాలా ఉంటాయి కాబట్టి జీతాలు పెంచాలి అని కోరడం జరిగింది ఆల్వాల్ అవుట్ సోర్సింగ్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కలువడం జరిగింది ఇందులో ట్రాన్స్పోర్ట్ విభాగం నుండి నగేష్ మల్లేష్ మహేష్ పాల్గొన్నారు

## సుభాష్ నగర్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డిని కలిసిన సీఈఓ: నూతన సంవత్సర శుభాకాంక్షలు





**కుత్బుల్లాపూర్ – జనవరి 6: (నవభూమి ప్రతినిధి)** సుభాష్ నగర్ డివిజన్ లోని సీఈఓ బాలరాజ్ ఆర్పీ లు నూతన సంవత్సరం సందర్భంగా 130 డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ట్రాన్స్ఫార్మర్లు పగులగొట్టి రాగి వైరు చోరీ చేసే దొంగల ముఠా అరెస్ట్

**కొత్తగూడెం జనవరి 6 నవభూమి ప్రతినిధి:** ట్రాన్ఫుర్మర్ లు పగులగొట్టి రాగి వైరు చోరీ చెసే దొంగల ముఠా ను టూ టౌన్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. సీఐ రమేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తగూడెం టూ టౌన్, వన్ టౌన్, సుజాతనగర్, జూలూరుపాడు, చంద్రుగొండ, అన్నపరెడ్డి పల్లి, టేకులపల్లి మండలాల్లోని పంట పొలాల్లో ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి రాగి వైరు దొంగిలిస్తున్న రామవరం ఏరియా సీఆర్పీ క్యాంపు చెందిన దీపక్ పాసి అలియాస్ బంటి, భూక్య హుస్సేన్ (వెంగళరావు కాలనీ), బోధనపు సులేమాన్ అలియాస్ శివ, (ఇంక్లైన్) గట్టు కిరణ్ కుమార్ (రామవరం 7 నెంబర్ బజార్.

### ■ ప్రజావాణిలో ఫిర్యాదులు










**కుత్బుల్లాపూర్ - జనవరి 6: (నవభూమి ప్రతినిధి)** సమస్యల ను పరిష్కరించాలని కుత్బుల్లాపూర్ లోని జంట సర్కిల్ లోని కుత్బుల్లాపూర్ – గాజులరామరం సర్కిల్ లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. కుత్బుల్లాపూర్ పరిధిలో నేటి వెంకటేశ్వర్ నగర్ లో ఫాస్ట్ పుడ్ సెంటర్ ను వెంటనే తీసివేయాలని స్థానిక నాయకులు ఫిర్యాదు చేశారు. బ్యాంకు కాలనీలో , హర్వాస్పిటల్ వద్ద చేత్తో తొలగించుకోవడం తో దురువాసన వస్తుందన్నారు. చెత్త తొలగించే బండ్లు నడిపే 2వేల రూపాయలు ఇస్తే నే తొలగిస్తామని అంటున్నారనీ ఫిర్యాదు చేశారు. చెత్త బండ్లు నడిపించే వారిని ఇక్కడ నుంచి మార్చాలనీ కమీషనర్ కు ఫిర్యాదు చేశారు. సూరారం బాస్ స్టాఫ్ వద్ద బిసి రోడ్డు వేయాలనీ కమీషనర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. సూరారం కాలనీ రాజీవ్ గృహకల్ప లో ఇష్టాను సారంగా రోడ్డుమీద డబ్బాలు వేయడంతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయనీ అసోసియేషన్ అధ్యక్షులు శీవగౌడ్. డివిజన్ బిఆర్ఎస్ కార్యదర్శి శివాజీ కమీషనర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. అనుమతులు లేకుండా బోర్లు వేస్తున్నారనీ అన్నారు. మంజీరా నీటి పైపు లైను మీద ఇళ్లు నిర్మించి ఇబ్బందులు పెడుతున్నారన్నారు. కుత్బుల్లాపూర్ గ్రామంలో కుక్కలు బేడద ఎక్కువైందన్నారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలనీ ఆయా కాలనీలో ఫిర్యాదు చేశారు. ఆదర్శనగర్ చుట్టు ప్రక్కల కాలనీలో రోడ్డు లు, డ్రేనేజీ తదితర సమస్య లను పరిష్కరించాలని గాజులు రామరం కమీషనర్ కు అసోసియేషన్ నాయకులు బుచ్చిరెడ్డి తదితరులు కలిసి, వినతిపత్రం అందజేశారు. రోడ్డులు, డ్రైనేజీ, ఎలక్ట్రికల్, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలనీ కోరారు. సమస్య పరిష్కారించాలనీ కాంగ్రెస్ నాయకులు జేమ్స్, ఆమరబాబు తదితరులు కలిసి కుత్బుల్లాపూర్ కమీషనర్ కు వినతిపత్రం అందజేశారు.

## అత్యాధునిక సౌకర్యాలతో ఆధునీకరించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ను వర్చువల్గా ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ

### ■ తెలంగాణ రాష్ట్ర గవర్నర్: జిష్ణు దేవ్ వర్మ






**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ హైదరాబాద్ అభివృద్ధి చెందిన నగరంగా గుర్తించి, దీన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఒక గొప్ప విజనరీతో రూ.413 కోట్లతో చర్లపల్లి టెర్మినల్ నిర్మాణం చేసి తెలంగాణ ప్రజలకు అంకితం చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు.

గతంలో రైల్వే బడ్జెట్ ప్రత్యేకంగా ఉన్నప్పటికీ.. 70–80 ఏళ్లు రైల్వే స్టేషన్లు పాతబడుతున్నప్పటికీ కేవలం రూ. 5 -10 కోట్లతో తూతూమంత్రంగా మెరుగులు దిద్దే పనులు జరిగాయి తప్పితే ఎక్కడా కూడా సంపూర్ణంగా అభివృద్ధి జరగలేదు. పెరిగిన జనాభా, వారి అవసరాలకు తోడుగా గొప్పగా నిర్మాణం జరగాల్సిన రైల్వేస్టేషన్లు..దుర్గంధ పూరితంగా తయారయ్యాయి. నేడు దేశ వ్యాప్తంగా ప్రపంచ దేశాలతో పోటీపడే విదంగా మోడ్రన్ రైల్వేస్టేషన్లు నిర్మాణం జరుగుతున్నాయి. కాజీపేట -బల్లార్షా వరకు 4 లైన్ల నిర్మాణం చేపట్టింది. దేశ వ్యాప్తంగా రైల్వే లైన్ల విద్యుదీకరణ కోసం ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న చర్యలు గొప్ప ఫలితాలను ఇస్తున్నాయి. సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్లను రూ. 2 వేల కోట్లకు పైగా నిధులను వెచ్చించి ఎయిర్ పోర్టుల తరహాలో అభివృద్ధి చేయడం శుభపరిణామం. మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గం అనేక రైల్వేలైన్లకు నిలయం. రైల్వే ప్రాపర్టీస్, రైల్వే ఉద్యోగుల నిలయంగా ఉంది. మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గంలోని చర్లపల్లి రైల్వే టెర్మినల్ ఇంత గొప్పగా నిర్మాణం జరగడంతో ఇక్కడి ప్రాంత ప్రజలకు ఎనలేని సేవలు అందనున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న, కేంద్రమంత్రి బండి సంజయ్, మంత్రి శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కైసర్ నగర్లో మౌలిక వసతులు కల్పించండి: ఆకుల సతీష్

**కుత్బుల్లాపూర్- జనవరి 6: (నవభూమి ప్రతినిధి)** అసెంబ్లీ పరిధిలో గాజుల రామారా డివిజన్, కైసర్ నగర్ నందు రోడ్లు ,డ్రైనేజీ ,డ్రింకింగ్ వాటర్, శానిటేషన్ ,ఎలక్ట్రిషన్ వైకుంఠధామం వంటి మౌలిక వసతులు తక్షణమే కల్పించాలని గాజుల రామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కి చంద్రశేఖర్ ఆకుల సతీష్ ఆధ్వర్యంలో పూర్తి సమస్యలపై ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ 2023 ఎన్నికల సందర్భంగా ప్రస్తుత బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద దేవాలయంలో కూర్చొని దత్తత తీసుకుంటున్నాను అని చెప్పి గెలిచాక సంవత్సరం గడిచిన కనీసం కైసర్ నగర్ మొహం చూడలేదని ,ప్రజలు మౌలిక వసతులు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే యుద్ధ ప్రాతిపదికన 75 గల్లీలలో బీటీ రోడ్లు రోజు విడిచి రోజు త్రాగునీరు అండర్ గ్రౌండ్ మరియు విద్యుత్ స్తంభాలు విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని మరియు హిందూ వైకుంఠధామంలో కనీస అవసరాలు కల్పించాలని కోరడం జరిగింది. వారు మున్సిపల్ పరిధిలో




ముఖ్యంగా రోడ్లు మరియు విద్యుత్ స్తంభాలు వైకుంఠధామం విషయాలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల జయశంకర్, అమలేశ్వరి, అరుణ్ రావు, కుమార్ గౌడ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# 9న న్యూ ఎనర్జీ పాలసీ ప్రకటన






**హైదరాబాద్, జనవరి 6, నవభూమి ప్రతినిధి–** దేశ, విదేశీ పెట్టుబడులు ఆకర్షించడానికి దోహదం, మిగులు విద్యుత్తు తో దేశానికి ఆదర్శంగా తెలంగాణ గత పది సంవత్సరాలు న్యూ ఎనర్జీ పాలసీని రూపొందించని గత సర్కార్, 2030 నాటికి 22,448 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు తయారు చేసిన ప్రజా ప్రభుత్వం, 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి ప్రణాళికలు రూపొందించిన ప్రజా ప్రభుత్వం ,ఒరిస్సా నైనీ కోల్ బ్లాక్ వద్ద థర్మల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు కసరత్తు, రామగుండంలో జెన్కో– సింగరేణి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తాం, రాష్ట్ర జిఎస్ డిపి లో ప్రధాన పాత్ర పోషిస్తున్న ఎనర్జీ, బిఆర్ఎస్ దుష్ప్రచారాన్ని నమ్మని ప్రజలు, రాష్ట్ర సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద జెన్కో ఏ ఈ లకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, దేశ, విదేశీ పెట్టుబడులు ఆకర్షించే విధంగా ప్రజా ప్రభుత్వం ఈ నెల 9న న్యూ ఎనర్జీ పాలసీని ప్రకటిస్తుందని లిరాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన, ఆర్థిక, ప్లానింగ్ శాఖ మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లులి వెల్లడించారు. సోమవారం హైదరాబాద్ రాష్ట్ర సచివాలయం ఎదురుగా ఉన్న దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద జెన్కోలో ఉద్యోగం పొందిన 315 మంది ఏఈ లకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. గత పది సంవత్సరాలు పాలన చేసిన గత ప్రభుత్వం రాష్ట్రంలో న్యూ ఎనర్జీ పాలసీని తీసుకురాలేద న్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణను మిగులు విద్యుత్తు ఉత్పత్తి రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు తయారు చేశామన్నారు అందులో భాగంగానే నూతన ఎనర్జీ పాలసీని తీసుకురావడం వల్ల దేశ, విదేశాల నుంచి పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడానికి అవకాశం ఉండటంతో ఈ నెల నాలుగున జరిగిన క్యాబినెట్ సమావేశంలో న్యూ ఎనర్జీ పాలసీని ఆమోదించామని వివరించారు. దేశంలో ఇతర రాష్ట్రాల అమలు చేస్తున్న ఎనర్జీ పాలసీ తో పాటు మన రాష్ట్రంలో అందుబాటులో రెనేవబుల్ ఎనర్జీ ఉత్పత్తికి కావలసిన అన్ని అంశాలను అధ్యయనం చేసి న్యూ ఎనర్జీ పాలసీని తయారు చేసినట్లు చెప్పారు. 2030 సంవత్సరం నాటికి తెలంగాణ రాష్ట్రానికి కావలసిన గరిష్ట విద్యుత్ డిమాండ్ 22,448 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేసుకొని ముందుకు వెళుతున్నదని వివరించారు. అదే విధంగా ట్రాన్స్ మిషన్ వ్యవస్థను కూడా అందుకు తగ్గట్టుగా విస్తరిస్తున్నట్లు చెప్పారు. మిగులు విద్యుత్తు రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దడంలో భాగంగా రాష్ట్రంలో 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ నీ ఉత్పత్తి చేయడానికి కావలసిన ప్రణాళికను తయారు చేసుకుని ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతున్నదన్నారు. రామగుండంలో జెన్కో సింగరేణి సంస్థ కాలరీస్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో థర్మల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

గత ప్రభుత్వం పది సంవత్సరాలుగా ఒరిస్సా రాష్ట్రంలో ఉన్న నైనీ బ్లాకును గాలికి వదిలేసి పట్టించుకోలేదన్నారు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇందల మంత్రిత్వ శాఖ బాధ్యతలు చూస్తున్న నేను ఒరిస్సా వెళ్లి అక్కడి ప్రభుత్వంతో చర్చలు నిర్వహించి ముఖ్యమంత్రిని కలిసి సింగరేణి సంస్థకు నైని కోల్ బ్లాక్ ను అప్పగించామన్నారు. నైని కోల్ బ్లాకు పక్కనే థర్మల్ పవర్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంటును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదని తెలిపారు. రాష్ట్ర జిఎస్డిపపి పెరగడానికి ఎనర్జీ శాఖ ప్రధాన పాత్ర పోషిస్తున్నదని చెప్పారు. నిమిషము అంతరాయం లేకుండా గత సంవత్సరం నుంచి నాణ్యత విద్యుత్తును ప్రజా ప్రభుత్వం సరఫరా చేస్తున్నదన్నారు. సోషల్ మీడియా తమకు అనుకూలంగా ఉండే పత్రికలు చేతుల్లో ఉన్నాయని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పాలనలో కరెంటు లేకుండా పోతుందని చేసిన దుష్ప్రచారాన్ని ప్రజలు విశ్వసించలేదన్నారు. ఖమ్మంలో ఇటీవల వరదలు సంభవించిన సమయంలో కరెంటు అంతరాయం లేకుండా నిరంతరంగా అందించడానికి వరద నీటిలో వర్షం పడుతున్న కరెంటు స్తంభాలు ఎక్కుతూ అర్ధరాత్రులు కూడా అంకితభావంతో విద్యుత్తు సిబ్బంది ఉద్యోగులు పనిచేశారని గుర్తు చేస్తూ వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో చదువుకున్న ప్రతి బిడ్డకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఖచ్చితమైన ప్రణాళికతో ముందుకు పోతున్నదని చెప్పారు. కొలువుల కోసం కొట్లాడిన నిరుద్యోగుల ఆశలను గత పది సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పాలన చేసిన బిఆర్ఎస్ పాలకులు అడియాశలు చేశారని అన్నారు. కొలువుల కోసం టిఆర్ఎస్ పాలనలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నిరుద్యోగులకు తో పాటు రాష్ట్రంలో ఉన్న అన్ని యూనివర్సిటీల విద్యార్థులు పోరాటం చేసి అలసిపోయారని వారి వయసు కూడా అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు పది సంవత్సరాలు కొలువులు లేక నిరాశ నిస్పృహలకు గురైన నిరుద్యోగ యువత ఇందిరమ్మ రాజ్యం వస్తేనే ఉద్యోగాలు వస్తాయని ప్రజా ప్రభుత్వాన్ని తీసుకువచ్చారని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణమే టీజీపీఎస్సీని పూర్తి ప్రక్షాళన చేశామన్నారు. యూపీఎస్సీ తరహాలో ఉద్యోగ నోటిఫికేషన్ల నియామకానికి ప్రజా ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ప్రకటించిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా ఇలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించి ఇప్పటికీ 56000 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిందన్నారు. ప్రతి నెల ఏదో ఒక చోట నియామక పత్రాలు అందజేస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. భారతరత్న అవార్డు గ్రహీత, టెక్నాలజీని ఈ దేశానికి తీసుకువచ్చి 21 శతాబ్దంలోకి ఈ దేశాన్ని సాంకేతిక రంగంలో తీసుకువెళ్లిన స్ఫూర్తి ప్రదాత దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద జెన్కో ఏయలుగా ఉద్యోగ నియామక పత్రాలు అందుకుంటున్న ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు.

**చెమట చుక్కలకు తర్ఫీదు లోగో ఆవిష్కరణ**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూపొందించిన చెమట చుక్కలకు తర్ఫీద్ లోగోను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. దేశ విదేశాల్లో ఉన్నత విద్య ఉపాధి అవకాశాలపై అవగాహన జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కోల్బెల్టు యువతను నిలిపే ప్రయత్నం చేస్తున్న సింగరేణి సంస్థ యజమాన్యాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, షబ్బీర్ అలీ , ఎనర్జీ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానీయా, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, సింగరేణి సి.ఎం.డి బలరాం నాయక్ జెన్కో డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు




## ప్రజావాణిలో నీటి సమస్యలపై హెచ్ఎండ్లబ్ల్యుఎస్ఎస్బి నిలదీసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

### ప్రజలనుంచి మంచినీటి సమస్య రాకుండా చూడాలి



**కత్బుల్లాపూర్– జనవరి 6:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంలోని వాటర్ వర్క్స్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని.వివిధ డివిజన్లలో ఆదర్శనగర్, దేవభూమి నగర్, మెట్కాన్ గూడ, శారదా కాలనీ, కెకెఎమ్ నగర్, రాజీవ్ గాంధీనగర్, కళావతి నగర్, శ్రీవేను ఎంక్లవ్, చింతల్ సూరారం కాలనీ, జగద్గిరిగుట్టలో నీళ్లు లో డ్రైజర్ సరిపడే త్రాగు నీటి సమస్యలపై జనరల్ మేనేజర్ అశోక్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగాఅధికారులనునిలదీసి...ప్రజలకు మంచినీటి సమస్య రాకుండా చూడాలన్నారు.అనంతరం శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజల సంక్షేమం కోసమే అన్నారు.ప్రజావాణిలో వచ్చిన సమస్య పరిష్కరించే ప్రయత్నం చేసి ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన విధానం అధికారులు మర్చిపోయి.. ఈ ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలు చేయాలనీ చూస్తే సహించేది లేదని హెచ్చరించారు .మళ్లీ ఈ విధంగా చేస్తే సిఎం దృష్టికి తీసుకెళ్లి అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ హెచ్ఎండ్లయస్ అధికారుల పై మండిపడ్డారు..

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సోమవారం ప్రజాభవన్లో ఎస్టిఎఫ్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరణ



**హైదరాబాద్, జనవరి 6, నవభూమి ప్రతినిధి–** డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సోమవారం ప్రజాభవన్లో ఎస్ టి ఎఫ్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు, సంఘాల నాయకులకు నూతన %డ% సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. డైరీ ఆవిష్కరణ సందర్భంగా ఎస్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లారు. ప్రభుత్వం నుంచి ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు, డిఏలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి ఎఫ్ ప్రధాన కార్యదర్శి పోచయ్య, వివిధ జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ధైర్యం కోల్పోవద్దు

### హెల్ప్ పోగ్రామ్ జిల్లా కన్వీనర్ కరుణాకర్

**కామేపల్లి, నవభూమి,జనవరి 6 :** కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో సోమవారం హెల్ప్ ప్రోగ్రాం (సెక్రటరీ, బోర్డ్ఆఫ్ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, తెలంగాణ ఆదేశానుసారం) లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, మనోధైర్యం విషయాలపై అవగాహన పాఠాలను జిల్లా కో–ఆర్డినేటర్ కమలాకర్ బోధించారు. విద్యార్థి దశలో విద్యార్థులు ఏ పరిస్థితుల్లోనూ ధైర్యాన్ని కోల్పోకుండా ఉండాలని దాని కొరకై నిరంతర సాధన చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చునని సృజనాత్మకత, పట్టుదల, మనోధైర్యం కలిగి ఉన్నట్లయితే లక్ష్యాలను తేలికగా చేరుకుంటారనీ, ప్రతి విద్యార్థి యోగా వంటి కార్యక్రమాల ద్వారా ఒత్తిడి,

# ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్, జనవరి 6, నవభూమి ప్రతినిధి–** ప్రజల పక్షాన గుంతెత్తే వారిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతుంది ఏసీబీ కేసులతో మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్న పై రేవంత్ రెడ్డి సర్కార్ కక్షపూరితంగా వ్యవహరిస్తోంది ఎలాంటి కేసులు పెట్టినా భయపడేదే లేదు, ప్రజల హక్కుల కోసం మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది, కాంగ్రెస్ పాలనలో రైతులు, మహిళలతో పాటు అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతోంది, రైతు భరోసా కింద 15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి.. 12 వేలకు తగ్గించి సీఎం రేవంత్ రెడ్డి రైతులను మోసం చేశారు, అందుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తున్నారు, బీఆర్ఎస్ పార్టీ ధర్నాలకు భయపడిన ప్రభుత్వం అక్రమ కేసులతో వేధిస్తుంది, ప్రజా కోర్టులో కాంగ్రెస్ ప్రభుత్వానికి శిక్ష తప్పదు

# తెలంగాణ భవన్లో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**కుత్బుల్లాపూర్ – జనవరి 6:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ భవన్ లో లిమాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ, రాజ్యసభ ఎంపీ వద్ది రాజు రామచంద్ర, ఎమ్మెల్యేలు పళ్ళ రాజేశ్వర్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి గార్ల చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు

# చైర్మన్గా ప్రమాణస్వీకారం చేసిన తాటకం నారాయణ శర్మకి శుభాకాంక్షలు

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**కీసర, జనవరి6,(నవభూమి న్యూస్):** మేడ్చల్ నియోజకవర్గం కీసర మండల కేంద్రంలోని కీసర గుట్ట శ్రీ భవాని రామలిగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొనడం జరిగింది. అనంతరం చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన తాటకం నారాయణ శర్మ కి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు ఆలయంలో స్వామి వారిని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కీసర మండలం లోని నాగారం,దమ్మాయిగూడ మున్సిపల్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# ఉద్యోగ నియామక పత్రాలు అందజేసే కార్యక్రమం

**హైదరాబాద్, జనవరి 6, నవభూమి ప్రతినిధి–** సెక్రటేరియట్ ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద జెన్కోలో ఉద్యోగం పొందిన %బాజు% లకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేసే కార్యక్రమంలో మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పీచ్ పాయింట్స్, ఈనెల 9 న న్యూ ఎనర్జీ పాలసీ ప్రకటన, దేశ, విదేశీ పెట్టుబడులు ఆకర్షించడానికి దోహదం, మిగులు విద్యుత్తు తో దేశానికి ఆదర్శంగా తెలంగాణ, గత పది సంవత్సరాలు న్యూ ఎనర్జీ పాలసీని రూపొందించని గత సర్కార్, 2030 నాటికి 22,448 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు తయారు చేస్తున్న ప్రజా ప్రభుత్వం, 20,000 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి ప్రణాళికలు రూపొందిస్తున్న ప్రజా ప్రభుత్వం ఒరిస్సా నైనీ కోల్ బ్లాక్ వద్ద థర్మల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు కసరత్తు, రామగుండంలో జెన్కో- సింగరేణి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు ముందుకు వెళుతున్న ప్రజా ప్రభుత్వం, రాష్ట్ర జిఎస్



డిపి లో ప్రధాన పాత్ర పోషిస్తున్న ఎనర్జీ, నిమిషమంతరాయం లేకుండా గత సంవత్సరం నుంచి నాణ్యత విద్యుత్తును సరఫరా చేస్తున్న ప్రజా ప్రభుత్వం, కాంగ్రెస్ పాలనలో కరెంటు లేకుండా పోతుందని సోషల్ మీడియాలో బిఆర్ఎస్ చేసిన ప్రచారాన్ని విశ్వసించని ప్రజలు. ఖమ్మంలో ఇటీవల సంభవించిన వరద విపత్తుల్లో ప్రజలకు కరెంటు అంతరాయం లేకుండా అర్ధ రాత్రులు వరద నీటిలో, వర్షం పడుతున్న విధులు నిర్వహించిన విద్యుత్ ఉద్యోగులకు, సిబ్బందికి అభినందనలు.

# మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధికి అందరూ సహకరించాలి

- కబ్జాదారులలపై చర్యలు తీసుకోవాలి
- అధికారులు పక్షపాత ధోరణి వదిలాలి
- ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా
- పరేడ్ గ్రౌండ్ నుండి శామీర్పేట
- పారడైజ్ నుండి మేడ్చల్ మెట్రో రైల్ రావటానికి స్వాగతించారు
- ప్రజల ఫిర్యాదుల కోసం కొత్త మొబైల్ యాప్ ఏర్పాటు
- మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి



**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి , జనవరి 6 :** మల్కాజ్గిరి నియోజకవర్గం పరిధిలో సమస్యలు పరిష్కరించడానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని శాసనసభ్యులు మరి రాజశేఖర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు . సోమవారం బోయిన్పల్లి లోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అనేక అంశాల పైన చర్చించారు . నగర శివారులో వెనుకబడిన ప్రాంతంగా మల్కాజ్గిరి నియోజకవర్గం ఉందని ఇంకా చాలా ప్రాంతాల్లో మట్టి రోడ్లు ఉన్నాయని ఆర గుర్తు చేశారు . అధికారుల నిర్లక్ష్యంతో కనీస సౌకర్యాలు లేకుండానే అక్రమ నిర్మాణాలు భూ కబ్జాలు కోకొల్లులుగా పెరిగి పోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు . అక్రమ నిర్మాణాలకు సరియైన డ్రైనేజీ నీటి సరఫరా లేదని దీంతో ప్రతిరోజు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు . మల్కాజ్గిరి లో వక్తు బోర్డు స్థలాలు ఉండడంవల్ల ప్రజల సమస్యల ఎదుర్కొంటున్నారని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వచ్చానని వివరించారు. మల్కాజ్గిరి సమస్యల పైన తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్వయంగా కలిసి వినతి పత్రాలు అందజేస్తానని వాటికి ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు . మల్కాజ్గిరి అభివృద్ధి సమస్యల పరిష్కారం కోసం సూచనలు సలహాలు ఇవ్వాలని దాని ద్వారానే కార్యచరణ తీసుకొని అభివృద్ధి సంక్షేమ పథకాలు నిర్వహించడానికి వీలు పడుతుందని చెప్పారు . మల్కాజ్గిరి నియోజకవర్గంలో ప్రభుత్వానికి సంబంధించిన స్థలాలన్నీ వివాదంలో ఉండడం వల్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నిర్మించలేకపోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు . ప్రధానంగా మల్కాజ్గిరి నియోజకవర్గ పరిధిలో మల్కాజ్గిరి అల్వాల్ ప్రాంతంలో ఎటు చూసినా రైల్వే లైన్ లో ఉన్నాయని వాటికి ఆర్ఓబీలు నిర్మించవలసిన అవసరం ఉందని నియోజకవర్గంలో ఉండే ప్రజలు రైల్వే క్రాసింగ్ సిగ్నల్ వద్ద ప్రతిరోజు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైల్వే అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని చెప్పారు . ఇప్పటికే ఐదు చోట్ల ఆర్ఓబీలు మంజూరయ్యాయని మిగిలిన వాటికోసం కూడా ప్రయత్నాలు సాగుతున్నాయని చెప్పారు . అధికారులు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. చాలా చోట్ల అభివృద్ధి పనులలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజల చేత ఎన్నుకోబడ్డ శాసనసభ్యులను కాదని రాజకీయ జోక్యాలతో అభివృద్ధి కొంటుపడే ప్రమాదం ఉందని చెప్పారు . రాజకీయాల అడ్డం పెట్టుకొని అధికారులు అనేక రకాలుగా అవినీతికి పాల్పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. ఇప్పటివరకు మల్కాజిగిరి నియోజకవర్గం లో సింగల్ ఫేస్ కరెంటు సప్లై అవుతుందని దానిని త్రీఫేస్ కరెంటుకు మార్చడానికి కూడా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కని కలిసి కొత్త ట్రాన్స్ఫారాలు సబ్స్టేషన్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. నూతన సంవత్సరంగా రాష్ట్ర ముఖ్యమంత్రి తమ విజ్ఞప్తి మేరకు పరేడ్ గ్రౌండ్ జూబ్లీ బస్ స్టేషన్ నుండి షామీర్పేట వరకు , పారడైజ్ నుండి మేడ్చల్ వరకు మెట్రో రైల్ నడపడానికి మంజూరు చేయటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి స్వయంగా ధన్యవాదాలు చెప్పారు. నార్త్ సిటీ పరిధిలో ప్రజలు అనేక ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కొంటున్నారని వారి సమస్యల పరిష్కారానికి మెట్రో రైల్ సులభస్థలం చేస్తుందని చెప్పారు . మల్కాజ్గిరి ప్రాంత సమస్యలకు రాజకీయాల కతీతంగా అభివృద్ధి చేయటానికి తాను నిరంతరం కృషి చేస్తున్నానని ప్రజలు ఎందుకు సహకరించాలని కోరారు . ప్రజల సమస్యలను నేరుగా పరిష్కరించడానికి నియోజవర్గానికి సెల్ఫోన్ వాట్సాప్ గ్రూప్ లో కొత్త యాప్ తీసుకొస్తున్నామని ప్రజలు దాని నేరుగా ఉపయోగించుకుంటే వారి సమస్త తమ తెలుస్తుందని దాని ద్వారానే సమస్యను అధికారుల దృష్టికి తీసుకుని పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తానని చెప్పారు .





# డబుల్ బెడ్ రూమ్‌లు వెంటనే పూర్తి చేసి అర్హులకు ఇవ్వాలి



**కుత్బుల్లాపూర్ - జనవరి 6:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ పరిధిలో బరంపేట్ దుండిగల్ గాగిల్లాపూర్ నందు డబుల్ బెడ్ రూమలూ నిర్మణం మధ్యలోనే నిలిచిపోయిన పద్యంలో తక్షణమే నిధుల కేటాయించి, డబుల్ బెడ్ రూమ్ లో నిర్మాణం పూర్తి చేసి అర్హులైన ప్రజలకు కేటాయించాలని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ అసెంబ్లీ, దుండిగల్ మండలం పరిధిలో డబుల్ బెడ్ రూమ్లో బోరంపేట నందు 1640 ప్లాట్లు 120 కోట్ల వ్యయంతో గాగిల్లాపూర్ నందు ఫస్ట్ సెకండ్ ఫేజ్ 560౦640 ప్లాట్లు 90 కోట్ల వ్యయంతో మరియు దుండిగల్ నందు ఫేజ్ 2 నందు 864 ప్లాట్లు 64 కోట్ల వ్యయంతో 2019 సంవత్సరంలో ప్రారంభించి 50 శాతం పనులు పూర్తి చేసిన దుండిగల్ తప్ప) మిగిలిన నిధుల గత రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ నిర్లక్ష్యం అసమర్థత వైఖరి వల్ల  ఇప్పటివరకు డబుల్ బెడ్ రూమ్ పూర్తి చేయలేకపోవడం వల్ల అర్హులైన పేదలకు గూడు దొరికే అవకాశాన్ని కోల్పోవడం కాకుండా, అనవసరమైన ఇంటి కిరాయి అద్దెలతో నష్టపోతున్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం సాకారంతో రాష్ట్ర ప్రభుత్వం వాటాతో నిర్మాణమై డబుల్ బెడ్ రూమ్ లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అసమర్థత వైఖరి వల్ల పేద ప్రజలకు ఇల్లు దొరికే అవకాశాలు మరింత ఆలస్యం అవుతుందని, తక్షణమే ఈ మూడు ప్రదేశాల్లో డబుల్ బెడ్రూంలో నిర్మాణ దశలను పరిశీలించాలని  నిర్మాణానికి కావాల్సిన నిధులు కేటాయించే విధంగా ప్రభుత్వానికి విన్నవించి అవసరమైన నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవడం కాకుండా, డబుల్ బెడ్ రూమ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి అవడానికి కావలసిన విధంగా చర్యలు తీసుకునే విధంగా హౌసింగ్ బోర్డ్ అధికారులకు సూచనలు ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ రావు, ఆంజనేయులు, జయశంకర్, చందు, కుమార్ గౌడ్, పాండు పాల్గొన్నారు






# సర్వే నెంబర్ 170లోని స్థలాన్ని వైకుంఠధామానికి రెండు ఎకరాలు కేటాయించాలి: కలెక్టర్‌కు వినతి ప్రతం

- **కబ్జాకు గురికాకుండా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలి**



**కుత్బుల్లాపూర్ - జనవరి 6:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మండలం, మల్లంపేట గ్రామం నందు దాదాపు రెండు లక్షల జనాభా కలదు, ఇప్పటివరకు సరైన వైకుంఠధామాలు లేకపోవడం బాధాకరం, మల్లంపేట గ్రామంలో హిందూ వైకుంఠధామానికి రెండు ఎకరాలు స్థలం కేటాయించాలని, అదేవిధంగా సర్వేనెంబర్ 170 కత్వచెరువు అనుకోని మూడు ప్రదేశాల్లో దాదాపు రెండు ఎకరాల చొప్పున స్థలం వైకుంఠధామానికి ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉన్నది. సర్వే నెంబర్ 170 నందు ఎలాంటి ఫెన్సింగ్ లేకపోవడం వల్ల యదేచగా ప్రభుత్వ భూమి కబ్జాలకు గురవుతుంది. రెండు లక్షల పై చిలుకు జనాభా గల మల్లంపేట గ్రామంలో వైకుంఠ గ్రామానికి రెండెకరాలు సర్వే నెంబర్ 170 కేటాయించడం వల్ల భవిష్యత్తులో కబ్జాల గురి కాకుండా ప్రజా అవసరాలకు ఉపయోగపడే అవకాశం కలదు, అంతేకాకుండా వైకుంఠధామం కోసం మూడు ప్రదేశాల్లో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నందున తక్షణమే కేటాయించి వైకుంఠధామం నందు మౌలిక వసతుల కోసం నిధులు కేటాయించే విధంగా దుండిగల్ మున్సిపల్ అధికారులకు ఆదేశించాలని , అంతేకాకుండా హిందూ వైకుంఠధామం కావలసిన ప్రభుత్వ స్థలం కేటాయించడానికి తక్షణమే దుండిగల్ రెవెన్యూ అధికారులకు ఉత్తర్వులు ఇవ్వాలని సర్వే నెంబర్ 170 మల్లంపేట నందు ప్రజలకు ముఖ్యమైన హిందూ వైకుంఠధామం రెండు ఎకరాల్లో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ భూమి తక్షణమే కేటాయించే విధంగా దుండిగల్ రెవెన్యూ అధికారులకి ఉత్తర్వులు ఇవ్వాలని సర్వేనెంబర్ 170 కత్వచెరువు అనుకోని రెండు ప్రదేశాలు గవర్నమెంట్ పాఠశాల దగ్గర మరొకచోట హిందూ వైకుంఠధామం కోసం రెండు ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించడం వల్ల కబ్జాల నుండి రక్షించే అవకాశం కలదు,హిందూ వైకుంఠధామానికి రెండు ఎకరాలు ప్రభుత్వ స్థలం కేటాయించే విధంగా చర్యలు తీసుకొని  హిందూ వైకుంఠధామం అభివృద్ధి కోసం కావలసిన నిధులు కేటాయించే విధంగా దుండిగల్ మున్సిపల్ అధికారులను ఆదేశించాలని కోరారు. ప్రజావాణి ఫిర్యాదు చేసిన వారిలో ఆకులు సతీష్,అంబటిఅంజనేయులు.జయశంఖర్ తదితరులు ఉన్నారు

# ప్రపంచ రికార్డు సాధించడం గర్వంగా ఉంది: చేతన్ చట్కర్





**హైదరాబాద్, జనవరి 6, నవభూమి ప్రతినిధి-** ఎన్ సి క్యూ సి లో ప్రపంచ స్థాయి రెండు అవార్డులు రెక్కలను సాధించడం గర్వంగా ఉందని క్వాలిటి ఫోరం సర్కిల్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ చేతన్ చట్కర్  చెప్పారు సోమవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ రికార్డు అవార్డు సాధించడం గర్వంగా ఉందని నైపుణ్యం నాణ్యత పెంపు మేక్ ఇన్ ఇండియా స్వచ్ఛంద భారత్ ప్రోత్సహిస్తుందని ఆయన తెలిపారు జపనీస్ నాణ్యత బాబానాల వ్యాప్తి శిక్షణ అమలు ఓడ్ హెూల్డింగ్ కు అంకితమైన లాభాపేక్ష లేని సంస్థ ఇతని 55 వర్కు ప్లేస్మెంట్ మెథడాలజీ మెరుగైన సామర్థ్య ఉత్పాదకత కోసం మానవ శక్తి ఆర్థిక యంత్రాలు స్థలం మానవ సామర్థ్యాన్ని అప్లై మై చేయడానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన విధానం అని ఆయన తెలిపారు గత నాలుగు దశాబ్దాలుగా విభిన్న రంగాల్లోని ప్రభుత్వ ప్రైవేటు సంస్థలకు పరివర్తన ఫలితాలతో సాధికారత కల్పించామని తెలిపారు బి హెచ్ ఈ ఎల్ బిఎల్ తాటాలు ఎన్టిపిసి జిఎంఆర్ గ్రూప్ ఐ టి సి పార్లే ఆదాని వీర్ల గ్రూప్ వేదాంత బి ఈ ఎల్ మరెన్నో ఉన్నాయని చిన్న చిన్న స్థాయి వ్యాపారాలకు సేవలు మరెన్నో ఉన్నాయని చిన్నచిన్న వ్యాపారులకు అందించినప్పటికీ క్యూ సి ఎఫ్ ఐ దాన్ని జీవిత సభ్యులు రెండుల కంటే ఎక్కువ సంస్థలతో కార్యాలయ సామర్థ్యంతో కంటే ఎక్కువ సంస్థలతో కులవదగిన మెరుగుదలను స్థిరంగా స్థిరంగా అందించిందని ఆయన తెలిపారు 2021లో నోవాటెల్ హైదరాబాద్ లో జరిగిన ఇంటర్నేషనల్ కన్వెన్షన్ ఆన్ పాలిటీ కంట్రోల్ సభ్యులు కోఆర్డినేషన్లో గర్వించదగిన సభ్యుడని తెలిపారు క్వాలిటీ కాన్సెప్ట్ పై వార్షిక జాతీయ సమావేశం ఎం సి క్యూ సి అనేది తయారు సేవ విద్య రంగాలకు వ్యక్తులను ఒకచోట చేర్చి ఒక ప్లానింగ్ ఈవెంట్ మధ్యప్రదేశ్ లో జరిగిన 30 38వ ఎన్సి  క్యూ సి తమ సంస్థ రెండు ప్రపంచ రికార్డును సాధించిందని మరో డైరెక్టర్ మనోహర్ ఎడ్డే చెప్పారు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి కె శ్రీ వాస్తవ మాట్లాడుతూ సామర్థ్యవంతమైన కార్యాలయాలు జ్ఞాన కార్మికులను ప్రోత్సహిస్తుందని తెలిపారు

# డ్రైనేజీ, మంచినీటి సమస్యలపై కార్పొరేటర్ పరిశీలన

- **కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్**



**కాప్రా,జనవరి6,(నవభూమి న్యూస్):** మీర్పెట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో డ్రైనేజీ, మంచినీటి సరఫరా మరియు ఇతరత్రా సమస్యలపై కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధిలో భాగంగా సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి పైప్ లైన్లు ఇలా ఎన్నో కార్యక్రమాలు చేసున్నామని అన్నారు. డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీకి అవసరమైన అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. కాలనీవాసులు సమస్యలేమైనా ఉంటే నా దృష్టికి తీసుకువస్తే పరిష్కార దిశగా ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యకులు వాసుచారి, ఎర్ర అంజి,కాలనీవాసులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్  హెూంగార్డ్‌పై తాగిన మత్తులో కౌన్సిలర్ ప్రవీణ్ దాడి

## కౌన్సిర్ ప్రవీణ్‌పై కేసు నమోదు



**కుత్బుల్లాపూర్ - జనవరి 6:( నవభూమి ప్రతినిధి)** పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి గత రాత్రి అపర్ణ గ్రీన్ స్కేప్స్ చేసుకొని దుర్భాషలాడాడు. పోలీసులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి .రాంగ్ రూట్ లో వెళ్తున్న క్రమంలో అతన్ని ఆపడంతో నన్నే ఆపి ఫోటో తీస్తావా అంటూ హెూం గార్డ్ పై చేయి చేసుకొని దుర్భాషలాడాడని హెడ్ కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు అతనిపై సెక్షన్ 132%ఎచీూ, 184 వీఎ% యాక్ట్ కింద కేసు నమోదు చేశామన్నారు

# ఫైలేరియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసిన వైద్యులు

- **వైద్య శిబిరం ఏర్పాటు చేసిన వైద్యాధికారి**
- **డాక్టర్ వెంకటేశ్వర్లు**

**జూలూరుపాడు,జనవరి 06 ( నవభూమి )-**మండల పరిధిలోని అన్నారుపాడు గ్రామంలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఫైలేరియా వ్యాధి నిర్ధారణ కొరకు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగుల నుంచి రక్త నమూనాలను సేకరించి పరీక్షల కొరకు జిల్లా ఆరోగ్య కేంద్రానికి పంపనున్నట్లు తెలిపారు.గ్రామంలో ప్రతి సంవత్సరం ఫైలేరియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నామని,వ్యాధి నిర్ధారణ అయిన వారి పేర్లను నమోదు చేసుకుని వైద్యం అందించనున్నట్లు తెలిపారు.పరిసరాల పరిశుభ్రత పాటించాలని మురుగు నీరు నిల్వ లేకుండా చూడాలని చెప్పారు.దోమల వ్యాప్తిని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రామకృష్ణ,హెల్త్ సూపర్వైజర్ రత్నకుమార్,హెచ్ వి రాధిక,హెల్త్ అసిస్టెంట్ కృష్ణ,ఆదిలక్ష్మి, ,నాగలక్ష్మి, ఆశా కార్య కర్తలు పాల్గొన్నారు.



## డివిజన్ పరిధిలో మంచి సౌకర్యాలు కల్పించాం

### కార్పొరేటర్ సునీత రాము యాదవ్



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల ఏర్పాటు కోసం చిత్తశుద్ధితో కృషి చేశామని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని వాణీ నగర్ తదితర ప్రాంతాలలో ఆమె పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వాణీనగర్ లో డ్రైనేజీ ,రోడ్లు, మంచి నీటి సమస్యల పరిష్కారం కోసం కూడా కృషి చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు

## వేద పండితులు నక్షత ఆలయం, పాఠశాల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా:కొలన్



**కుత్బుల్లాపూర్ - జనవరి 6:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాజులరామారం డివిజన్ శ్రీ శ్రీ శ్రీ నాకులేశ్వరి దేవి సిద్ధి పీఠం వేద పండితులు నక్షత్ర ఆలయం వేద పాఠశాల కొరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం ఇచ్చి విన్నవించగా సానుకూలంగా స్పందించి త్వరలోనే వారి సమస్యలను పై అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 126 డివిజన్ మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు

## సంక్రాంతి ముగ్గుల పోటీలు



**కుత్బుల్లాపూర్- జనవరి 6:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గంలోఎవరు చేయని విధంగాఎంతో భారీ ఎత్తున ఎంతో ప్రతిష్టాత్మకంగా సంక్రాంతి పండుగను నిర్వహించి పిల్లలకు, పెద్దలకు సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతను తెలియజేయడమే కాకుండా మన పల్లెటూరు వాతావరణం లో సంక్రాంతి పండుగను ఏ విధంగా జరుపుకుంటామో సెట్టింగ్లు వేసి పిల్లలకు వేషధారణలు ధరింపజేసి పండగ వాతావరణాన్ని సృష్టించడం. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ముగ్గుల పోటీలు నిర్వహించి మహిళామూర్తులకు చీరలు బహుమతిగా ఇచ్చిన మా అన్న .టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి.కి ధన్యవాదాలు తెలియజేస్తున్న .పున్నారెడ్డి అభిమాన సంఘం అధ్యక్షుడు రాజ్ కుమార్ నాయి

## కోటి రూపాయల వ్యయంతో సి.సి రోడ్ పనులను పరిశీలించిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ - జనవరి 6:(నవభూమి ప్రతినిధి)** ప్రజాపాలన ప్రభుత్వంలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో సుమారు కోటి రూపాయల వ్యయంతో సి.సి రోడ్ పనులను ఈరోజు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పరిశీలించడం జరిగింది పనులు జరుగుతున్న తీరును మున్సిపల్ వారిని అడిగి తెలుసుకొని నిబంధనల ప్రకారం విస్తరణ పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా రాజీవ్ గాంధీనగర్ బస్తి వాసులు మరియు వివిధ కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొలన్ క్రిష్ణా రెడ్డి, సాయి రాజ్, కొలన్ జీవన్ రెడ్డి, విష్ణు, కొలన్ బాల్ రెడ్డి, శరత్, మహేందర్, శ్రీనివాస్ గౌడ్, కాలనీ వాసులు మరియు ఎన్ ఎంసి అధికారులు పాల్గొన్నారు.

## రూ.35 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

### కౌన్సిలర్లు కౌకుట్ల మమత కృష్ణా రెడ్డి,కొమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి



**నాగారం,జనవరి6,(నవభూమి న్యూస్):** నాగారం మున్సిపాలిటీ పరిధి 8,9వ వార్డులలోని ఎస్వి నగర్ రోడ్ నెంబర్ -1లో సుమారు రూ.35 లక్షల రూపాయల వ్యయంతో నూతన సిసి రోడ్ నిర్మాణ పనులకు ముఖ్య అతిధులుగా స్థానిక వార్డు కౌన్సిలర్లు కౌకుట్ల మమత కృష్ణా రెడ్డి,కోమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డిలు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు మామిండ్ల సుధాకర్ రెడ్డి,కొత్త గోపాల్ రెడ్డి, కోమిరెల్లి వీరారెడ్డి,సారా బాలరాజ్, సారా యాదగిరి, టి.రామకృష్ణ ,నరహరి రెడ్డి,దుంపల నవీన్, నరేందర్ రెడ్డి,రాజేష్, సుహాసిని, నళిని,చంద్రకళ,టి.లక్ష్మి, మానస,మౌనిక, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## కనీస వేతనాల సలహా మండలి సభ్యునిగా యారం పిచ్చిరెడ్డి ప్రమాణ స్వీకారం

**బూర్గంపాడు డిసెంబర్ 6 నవభూమి:** తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి (మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డ్) సభ్యుడిగా సారపాక ఐటీసీ పేపర్ పరిశ్రమలోని ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ యారం పిచ్చిరెడ్డి నియమితులైన సంగతి అందరికీ తెలిసిందే. సోమవారం నాడు హైదరాబాదులో చైర్మన్ జనక ప్రసాద్ సమక్షంలో బోర్డ్ సభ్యునిగా యారం పిచ్చిరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు

## ఇందిరాగాంధీ మెమోరియల్ మండల లెవెల్ పోటీలు ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్- జనవరి 6:(నవభూమి ప్రతినిధి)** నియోజవర్గం పరిధిలోని చింతల్ హెచ్ ఎంటి గ్రౌండ్ లో ఎన్ఎస్ యుఐ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-17, అండర్-14 మండల స్థాయి కోకో- కబడ్డీ పోటీలు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ వశిష్ట విద్యాలయం నార్త్ సిటీ హై స్కూల్ ఇరు జట్ల మధ్య టాస్ గెలిచిన జట్టును అభినందించారు..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. క్రీడా పోటీల ద్వారా విద్యార్థుల ఉత్సాహం పెరుగుతుంది.. అలాగే ఈ పోటీ సమాజంలో ప్రతి సమస్యను ఎదుర్కొనే ధైర్యం కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యుఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ ఎన్ఎస్ యుఐ నాయకులు,యువజన నాయకులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు





## 8న కెపిహెచ్బి కాలనీలో ముగ్గుల పోటీలు

### కేపీహెచ్బి కల్చరల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి



**కూకట్పల్లి, జనవరి 06, (నవభూమి ప్రతినిధి)** : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కేపీహెచ్ బి 4వ ఫేస్ కమిటీ హాల్ లో కేపీహెచ్ బీ కల్చరల్ వెల్ఫేర్ , స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీ బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని కేపీహెచ్బి కల్చరల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, అధ్యక్షులు వి రాజేష్ శంకర్ గౌడ్ అన్నారు. భావితరాలకు ముగ్గులను పరిచయం చేయాలన్న ఉద్దేశంతో కేపీహెచ్బి 4వ ఫేస్ కమిటీ హాల్ లో బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పోటీలు జరుగుతాయన్నారు. 18 సంవత్సరాలు పైబడిన మహిళలు పాల్గొనవచ్చన్నారు. ముగ్గు వేయాలనుకుంటున్న వారు అందుకు అవసరమైన ముగ్గులు, రంగులు, గొబ్బెమ్మలు తదితర సామగ్రి వారే తెచ్చుకోవాలన్నారు. చుక్కల ముగ్గులను మాత్రమే వేయాలని, ఉదయం 9 గంటల నుంచి పేర్లు నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు. విజేతలకు మొదటి బహుమతి రూ.5 వేలు, రెండవ బహుమతి రూ.4 వేలు, మూడవ బహుమతి రూ.3 వేలు,నాలుగవ బహుమతి రూ.2 వేలు, ఐదవ బహుమతి వెయ్యి రూపాయల చొప్పున నగదుతో పాటు ముగ్గు వేసిన ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు ఉంటాయన్నారు.